# ఎ ఫెలో ట్రావెలర్!

రచన :
శ్రీ ఎ. యం. అయోధ్యా రెడ్డి.

సికింద్రాబాద్ స్టేషన్ వొదిలేస్తూ నెమ్మదిగా వేగాన్ని పుంజుకొంటూంది గోదావరి ఎక్స్‌ప్రెస్.

రిజర్వ్‌డ్ కంపార్టుమెంట్‌లో బెర్తు మీద కూర్చొని ఆలోచిస్తున్నాడు రవికిరన్. అతని మనసంతా ఇంటి వద్దనే వుంది.

తను పుట్టి పెరిగిన ఊరైన రాజమండ్రి...తల్లీ... చెల్లాయీ వరుసగా అతని స్మృతి పథంలో సాక్షాత్కరిస్తున్నారు.

జేబులోంచి చెల్లెలు వ్రాసిన ఉత్తరం బయటకు తీసి, మరొక్కమారు చదువుకొన్నాడు—

ప్రియమైన అన్నయ్యకి-

నేనూ, అమ్మా...ఇక్కడ క్షేమం. నువ్వు ప్రతి నెలా రెండుత్తరాలు రాస్తూనే వున్నా-నీలోటు అనుక్షణం మాకు కనుపిస్తూనే వుంటుంది. అమ్మయితే... ప్రతి నిముషం నీ గురించిన ధ్యాసలోనే వుంటుంది. ఇంటా...బయటా యెప్పుడూ నీ సంగతే మాట్లాడుతుంటుంది.

ఒక ముఖ్యవిషయమేమంటే...అన్నయ్యా! - ఈ నెల ఇరవైనాల్గవ తారీఖున నా వివాహం నిర్ణయమైంది. వరుడెవ్వరో నీకు తెలిసిందే! మన కాంతం అత్తయ్య కుమారుడు రవీంద్రనే.

నువ్వు ఏ పరిస్థితిలో వున్నా సరే-నా పెళ్ళికి మాత్రం తప్పక వొచ్చి తీరతానని వాగ్దానం చేశావు. ఆరేళ్ళ నుండీ చెప్పుకొస్తున్న ఆ మాటను ఇప్పుడు నిలబెట్టుకోవాలి.

ఏమిటో...నా వివాహం, నీ ప్రమేయం లేకుండానే సెటిల్ అయిపోయిందని అమితంగా బాధ పడ్తున్నా. నీ ఈ ముద్దుల చెల్లి పెళ్ళికి, నువు గనుక రాలేకపోయావంటేచూడు - ఇక జీవితాంతం నీతో మాట్లాడనని ఒట్టు వేస్తున్నాను.

తప్పక వొస్తావు కదూ...?

ప్రాణప్రదమైన నీ చెల్లి,
—ప్రవీణ.

ఉత్తరం మడుస్తూ సంతోషంతో నిట్టూర్చాడు రవికిరన్ - ఎంతకాలమైంది అమ్మనూ...చెల్లాయినీ... చూసి...? దాదాపుగా ఆరు సంవత్సరాలు పూర్తవబోతున్నాయ్.

ఆరేళ్ళ క్రితం—

ఎలిమెంటరీ స్కూల్లో హెడ్ మాష్టరుగా పన్చేస్తున్న నాన్న హఠాత్తుగా రోడ్డు ప్రమాదంలో మరణించడంతో - ఇంట్లో గడ్డు పరిస్థితి ఏర్పడింది.

అప్పటికే ఇంజినీరింగ్ డిప్లొమా ఫైనల్లో వున్న తను, ఎలాగో కష్టపడి ఆ సంవత్సరం చదువు కొనసాగించి పూర్తి చేసాడు.

ఆ తర్వాత-ఎక్కడా సరియైన ఉద్యోగం దొరక్క, చివరికి సౌదీ అరేబియా వెళ్ళిపోయాడు.

అక్కడ మంచి ఉద్యోగం దొరికింది. ఈ ఆరేళ్ళలో చాలా డబ్బు కూడబెట్టి పంపాడు. చెల్లెలి పెళ్ళి నిమిత్తంగా ఎంత డబ్బు ఖర్చయినా సరే - చెల్లికి మంచి సంబంధం చూడమని తల్లికీ...చిన్నాన్నకీ ఉత్తరాలు వ్రాశాడు తను.

'చిన్నప్పుడు ప్రవీణ ఎంత ముద్దుగా వుండేది...? పెళ్ళికి ఎదిగిందంటే...చాలా మారిపోయుంటుంది. పోగానే తన్ను గుర్తిస్తుందో...లేదో...!!

అమ్మెలా వుందో...! తనకోసం నిరీక్షణలో హృదయమంతా ప్రేమను నింపుకొని, కన్నులు కాయలు కాసేలా ఎదురుచూస్తుండ వచ్చు...!! తను అగుపించగానే ఆ మాతృమూర్తి కన్నుల్లో...వేయి దీపాలు వెలుగుతాయి! బాల్యం నుంచీ తన మీద ఆమెకున్న అవ్యాజానురాగాలు అట్లాంటివి—

తల్లిని గురించిన యోచన రాగానే..రవికిరన్ మనస్సు సంతోషంతో ప్రఫుల్లమైంది. అతనలా యెంత సేపుండిపోయాడో తెలియదు కాని—

రైలు ఏదో స్టేషన్‌లో ఆగటంవల్ల తేరుకొని, కంపార్టుమెంట్లోకి కలియ జూశాడు—

ఎదురుగా వున్న కిటికీ పక్కసీట్లోకి ఓ అమ్మాయి వొచ్చికూర్చొంది. ఎయిర్ బాగ్ కిటికీ దగ్గరగా పెట్టి... చేతిలో వున్న వేనిటీ బాగ్ ఒళ్ళో వేసుకొని కిటికీలోంచి బయటకు చూస్తున్నదల్లా—యెందుకో ఒకసారి పై బెర్తు మీదకు చూసింది.

అలా ఒక్కసారిగా ఆమె తనవేపు చూడటంతో_ ఆమెనే తేరిపార జూస్తున్న రవికిరణ్ తడబాటుగా చూపులు తిప్పుకొన్నాడు.

కాని_అందమైన ఆమె కాటుక కళ్ళని మనసులో అభినందించ కుండా వుండలేక పోయాడు.

ఆమె చుట్టూ బాడీగార్డుల్లాంటి వాళ్ళు ఎవరూ లేరు. 'అయితే ఒంటరిగానే ప్రయాణం చేస్తుందన్న మాట...!' రవికిరణ్ సంతోషించాడు...ఆమె ఒంటరిగా ప్రయాణం చేస్తున్నందుకు.

"టికెట్ ప్లీజ్...!"

—టి.సి. కంఠం కరుకుగా విన్పించడంతో ఉలిక్కిపడి, బ్రీఫ్ కేస్‌లోంచి టికెట్ తీసి ఇచ్చాడు రవికిరణ్.

టి.సి. ఆమె టికెట్ చెక్ చేసేటప్పుడు, ఆమె కూడా_రాజమండ్రి వరకే వొస్తుందని టికెట్ మీద చూసి, ఎలాగైనా ఆమెతో పరిచయం చేసుకోవాలని దృఢంగా నిశ్చయించుకొన్నాడు.

తానుగా, ముందు మాట్లాడితే చులకనైపోతానేమో ననుకొన్నా_'తప్పదు మరి' అనుకున్నాడు.

బెర్త్ దిగి మళ్ళీ ఓ మారు కంపార్టుమెంటంతా కలియజూశాడు. కంపార్టుమెంటుకి చివరగా...బాత్‌రూమ్ పక్కనున్న అద్దంలో ఒక్కసారి ముఖం చూసుకొని, జేబులోంచి కర్చీఫ్ తీసి చెమట తుడుచుకొన్నాడు.

ఆ తర్వాత_మరో జేబులోంచి దువ్వెన బయటకు తీసి, నీటుగా తల దువ్వుకొన్నాడు. వెనుదిరిగొచ్చి... ఆమె ఎదురుగ్గా తన సీట్లో కూర్చొని_ఓ నిముషం పాటు ఆ యువతిని పరీక్షగా మళ్ళీ చూశాడు.

ఆమెకు బహుశా పదిహేడేళ్ళుండ వొచ్చు_! ఆమె పైన ప్రసరింప జేసిన తన చూపులను చాలా సేపటి వరకు తిప్పుకోలేక పోయాడతను.

ఆకర్షణీయమైన ముఖ వర్చస్సు...బంగారు రంగు వొళ్ళు...అందమైన పొడగాటి కురులను నున్నగా దువ్వి రెండు జడలు వేసుకొంది. ఆ జడలు రెండూ_ ముందువేపు ఆమెగుండెల మీద వేళాడుతూ...అతని కళ్ళకి మన్మథుని బాణాల్లా గుచ్చుకొంటున్నాయి.

పరిపూర్ణమైన ఆమె అంగ సౌష్టవం_రవికిరణ్ చూపులద్వారా రివర్స్‌లో దూసుకొని వచ్చి, హృదయాన్ని తాకి...మత్తెక్కిస్తోంది. లేత పసుపు పచ్చ చీర...! అదే కలర్ బ్లౌజ్...!!


ఆ యువతి అందాన్ని రెప్పలార్పకుండా చూస్తూ... కళ్ళతోనే చాలా సేపు ఆస్వాదించాడు రవికిరణ్.

ఇదేం గమనించకుండా...చేతిలోని వారపత్రిక చదవడంలో మునిగి పోయిందామె.

ట్రెయిన్ చకచకా పరిగెడుతూనే వుంది_

కిటికీలోంచి చల్లటిగాలి రివ్వున ప్రవేశిస్తూ...శరీరం

LPC



ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్ వెల్

- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువుగా అతిప్రెషర్‌లో సాదారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

: వివరములకు :

Grams: "NAIDUBROS" Phone: Office: 22409 Works: 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002

లను తాకి...గిలిగింతలు పెడుతోంది.

రవికిరణ్ ఆమెను, ఆమెను చాలాసార్లు పలుకరించాలని ప్రయత్నం చేసాడు కాని_దీక్షగా చేతిలోని పత్రిక చదవడంలో మునిగిపోయిన ఆమెనెట్లా పలుకరించాలో అర్థంకాక, బయటకు రాబోయిన మాటల్ని పెదాల మధ్యనే బంధించి వుండిపోయాడు.

చాలా సేపు అలాగే గడిచిపోయింది__

అకస్మాత్తుగా...తన చేతిలోని పత్రికను సీటు మీద పడవేసి, కిటికీగుండా బయటకి చూడసాగిందామె.

బయట్నించి వీస్తున్న గాలి తాకిడికి ఆమె ఫాల తాకిడికి ఆమె ఫాలభాగాన నల్లని ముంగురులు చిన్నగా కదలాడుతూ ఒక వింత శోభను కల్గిస్తున్నాయి__

"ఎక్స్‌క్యూజ్ మీ మాడమ్......! ఆ మాగజైన్ ఓసారి ఇస్తారా...?"_అడిగాడు రవికిరణ్ ఎలాగో ధైర్యం చేసి.

చురుక్కున తలతిప్పి, ఒక్క క్షణం రవికిరణ్ మోహంలోకి నిశితంగా చూసి_తన పక్కనున్న పత్రిక అతనికిచ్చిందా యువతి.

"థాంక్స్!" అంటూ అందుకొని కాసేపు పేజీలు తిరగేశాడు. అతనికా పత్రిక చూడటం పరమ విసుగ్గా వుంది, అసలు ఇష్టంకూడా లేదు. ఎలాగో ఒకలాగ ఆ అమ్మాయితో పరిచయం గావించుకోవాలని అతని ఉద్దేశం.

"మేడండీ! మీరు యెంతవరకు వెళుతున్నారో తెలుసుకోవచ్చా...?"_అని ప్రశ్నించాడు మళ్ళీ ఓ మారు గొంతు సవరించుకొని.

"ఇందాక టికెట్ చెక్ చేస్తున్నప్పుడు మాకారుగా! మళ్ళీ అడగటమెందుకు...? న్యూసెన్స్..." అందామె చురుగ్గా చూస్తూ.

ఖంగు తిన్నాడు రవికిరణ్ 'ఆదిలోనే హంస పాదన్నట్లు...ఏమిటట్లా కటువుగా మాట్లాడుతోందీమె...!' అనుకొన్నాడు. తిరిగి పలుకరించాలంటే భయం వేసింది.

చాలా సేపు గడిచాక_"పోనీ మీ పేరేమిటో తెలియజేస్తారా మేడమ్...?" అనడిగాడు జంకుతోనే దానికా అమ్మాయి వినబడనట్టే వుండి పోయింది.

★

శ్రీ భాస్కర చిత్ర వారి

"మా వారి మంచితనం"లో

ఎన్. టి. రామారావు, వాణిశ్రీ,

ఏ. బలరామ్.

★



TRADE MARK
Panju TEX
మన్నికకు, అహ్లాదానికి...
పంజు టెక్స్ వారి
* మాస్టర్ * ఫాంటెక్స్
ఫైన్ బనియన్లనే వాడండి.
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

గాలి హోరులో విన్పించడం లేదేమోని, మరో మారు గొంతు హెచ్చించి అడిగాడు రవికిరణ్.

"అది మీకు అనవసరమండీ!" — తుంచినట్టుగా వొచ్చింది సమాధానం.

అబ్బ...! ఈసడించుకున్నా...ఎంత బావుందో కంఠ స్వరం! అనుకొని, సంతోషపడి...పట్టు వదలని విక్రమార్కుడిలా మళ్ళీ మొదలెట్టాడు - "మీరు రాజమండ్రీ ఎందుకెళుతున్నారండీ...?" అని.

"అది మీకు చెప్పాలా?" - చేతి వాచికి కీ యిస్తూ తాపీగా అందామె.

"చెప్పండి"

"అంత అవసరమా...?"

రవికిరణ్ తడుముకున్నాడు —

-"అబ్బే...! ఏదో తెల్సుకుందామని-" నని గాడు.

"అయితే వినండి. నేను పుట్టిందీ... పెరిగిందీ రాజమండ్రియే కాబట్టి. అది నా జన్మ స్థలం కాబట్టి- నేను రాజమండ్రి వెడుతున్నాను. ఈ జవాబు చాలా...? లేక...రాజమండ్రిలోనే ఎందుకు పుట్టారు...? ఇంకో చోట ఎందుకని పుట్టలేదంటూ ప్రశ్నలు వేస్తారా..."

— ఈ మాటలు విసురుగా అనేసి, అంతకన్నా విసురుగా ఎయిర్ బాగ్ తెరిచిందామె. అందులోంచి ఏదో ఫోటో బయటకు తీసి మురిపెంగా చూడసాగింది.

"ఇంతకీ మీ పేరు చెప్పనే లేదు-"

ఫోటో వైపే ప్రేమగా చూస్తోన్న ఆ యువతి తీక్షణంగా తల యెత్తింది. "వాట్ మిస్టర్! ఏమిటీ మీ న్యూసెన్స్? నా పేరెందుకు మీకు... నేను చెప్పను-"

"అంత ఖండితంగా మాట్లాడితే యెలా...ప్లీజ్... ఏదో ఒకటి చెప్పండి" — రవికిరణ్ నిజంగా పట్టువదలని విక్రమార్కుడే అయ్యాడు.

"నా పేరు క్వీన్ ఎలిజబత్, విక్టోరియారాణి, క్లియోపాత్రా, బెజవాడ కనకదుర్గ, ఇందులో ఏదైనా అనుకోవచ్చు. చాలా...యింకా చెప్పాలా?" వెటకారంగా ఎదురు ప్రశ్నిస్తూ, తిరిగి ఫోటోలోకి చూపుల్ని తిప్పింది.

రవికిరణ్ ఆశాభంగం పొందాడు. అతనిలో కోపం తలయెత్తింది. ఏమిటీ అమ్మాయి ధోరణి...? ఏదో పరిచయంకోసం పేరడిగితే — యింత రాద్ధాంతమా? బదులు యింత రాద్ధాంతమా??

ఓ విధమైన మొండితనం కూడా వొచ్చేసిందతనిలో రైలు ఏదో స్టేషన్‌లో ఆగి, తిరిగి ప్రయాణం కొనసాగించింది.

"ఏమండీ! క్వీన్ ఎలిజబెట్ గారూ...! మీ చేతిలోని ఫోటో ఎవరిదండీ...అంత దీక్షగా చూస్తున్నారు...?" ప్రశ్నించాడు చిలిపిగా.

"అది నీకు అనవసరం మిస్టర్!"

"పోనీ మీ బాయ్ ఫ్రెండ్ దనుకోవచ్చా?"

"షటప్...!" ఆ అమ్మాయి కోపంగా ముక్కుపుటాలు ఎగరేసింది. "మానర్ లెస్ ఫెలో! చూస్తే చదువుకొన్నట్లుగానే వున్నావు. బొత్తిగా సభ్యత తెలియదు. ఈయన మా అన్నయ్య ప్రస్తుతం ఫారిన్‌లో వున్నాడు. జాగ్రత్త మరోసారి ఇట్లాంటి కామెంటు వేశావంటే వూరుకొనేది లేదు-" అంది-ఫోటోని తిరిగి బాగ్‌లో జాగ్రత్త చేస్తూ.

(సశేషం)

కథాంజలి పాఠకులకు

ఒక శుభవార్త!!

1978 డిసెంబర్ 25 వ తేదీ నుంచి 1979 జనవరి 25 వ తేదీ వరకు విడుదలైన తెలుగు చిత్రాలపై మీ అభిప్రాయాన్ని అచ్చులో 25 లైనుకు మించకుండా మాకు వ్రాసి పంపండి.

అలా వచ్చిన మీ అభిప్రాయాన్ని 1979 ఫిబ్రవరి నెల "కథాంజలి"లో మీ పేరుతో సహా ప్రచురిస్తాము. ప్రచురించిన ప్రతి అభిప్రాయానికి రూ. 5-00 బహుమతిగా పంపుతాము

— సంపాదకుడు.